యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అపొ॥కా॥

CHRISTAVANAADU Telugu Fortnightly
Circulated in Andhra Pradesh


17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION,
BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40

RNI APTEL /2006/17980
e-mail : christavanaadu@yahoo.co.in.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 13 ఎడిటర్ : వై. కనకరాజు 2007 ఫిబ్రవరి 16-28 పేజీలు : 8 వెల : రూ. 5/-



## అభిషిక్తుడు

"మెస్సీయా" అనుపదానికి మారు రూపమే "అభిషిక్తుడు" లేక "క్రీస్తు". సుమారు 2 వేల సంవత్సరాలకు పూర్వము ఇశ్రాయేలు ప్రజలు బానిసత్వంలో ఉంటూ జీవనపరమైన ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొనేవారని చరిత్రను పరిశీలిస్తే అర్థమవుతుంది. ప్రభువైన యేసు క్రీస్తు జన్మించక మునుపు ప్రవక్తల లేఖనాలను నమ్మిన ఇశ్రాయేలీయులు మెస్సీయా (అభిషిక్తుడు) కొరకు ఎదురుచూసేవారని చరిత్ర తెలుపుతుంది. వారు "అభిషిక్తుడు" రావాలని, ఆయన వస్తే తమ కష్టాలు తీరుతాయని నమ్మకం కలిగి జీవించెడివారు. "అభిషిక్తుడు" ఇశ్రాయేలీయుల విరోధులపై జయించి వారిని బానిసత్వంనుండి విడిపించి స్వతంత్రులనుగా చేస్తాడని ప్రగాఢ విశ్వాసం కలిగి ఉండేవారు. అటువంటి నిరీక్షణ కలిగిన రోజులలో ప్రభువైన యేసుక్రీస్తు జన్మించారు. ఆయన పుట్టక ముందే దేవదూతచే స్వప్నమందు మరియ భర్తయైన యోసేపునకు ఆయన జన్మయొక్క పరమార్థం బోధింపబడినట్లు లేఖనాలయందు చూస్తాం (మత్త 1:20,21). ఇశ్రాయేలీయులు లేఖనాలను సరిగా పరిశోధించనివారుగా ఉన్నారని మనకు సుళువుగా తెలుస్తుంది. దేవోక్తులు యూదుల పరము చేయబడినవైనను (రోమా 3:2) వాటిని వారు గ్రహింపలేకపోవుటచే ప్రభువైన యేసుక్రీస్తును లోకానికి వచ్చిన "అభిషిక్తుని"గా వారు గుర్తింపలేనట్లు స్పష్టంగా మనకు తెలుస్తుంది. దేవదూత స్వప్నమందు ఆయనకు "యేసు" అని పేరుపెడ్తారని చెప్పినట్లు చూస్తాం. యేసు అనుమాటకు అర్థంకూడా ఖచ్చితంగా అక్కడే వ్రాయబడింది. తన ప్రజలను వారి "పాపములనుండి" రక్షించును అని దూతచే చెప్పబడింది. కానీ ఇశ్రాయేలీయులు శారీరకంగా బానిసత్వం నుండి విడిపించు రాజు పుడ్తారని లేఖనాన్ని అపార్థం చేసుకున్నట్లు తెలుస్తుంది. యేసు మనస్సులను, హృదయాలను పాపమనే బానిసత్వం నుండి విడిపించు "అభిషిక్తుడని" నేడు మనం అర్థం చేసుకున్నట్టు ఆనాడు వారర్థంచేసుకోలేకపోయారని మనం సుళువుగా గ్రహింపవచ్చు. యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించు ప్రజలను (క్రైస్తవులను) పాపాల నుండి ఆయనే రక్షించునని వాక్యం తెలియజేయబడింది. వారి కొరకు మాత్రమే కాదు సర్వలోక ప్రజల పాపాల కొరకు తన పరిశుద్ధ రక్తాన్ని చిందించినట్లును లేఖనాలందు స్పష్టంగా గోచరిస్తుంది (1 యోహాను 2:2). లోక పాపాలను మోసికొనిపోవు దేవునిగొర్రె పిల్లగా ప్రభువైన యేసు క్రీస్తును లేఖనాలు స్పష్టపరుస్తున్నాయి (యోహాను 1:29). అందును బట్టి క్రీస్తును పాపాలపై జయం పొందిన జయశాలిగా గుర్తించాలి.

2లో...

## 'హస్త' గతమైన గ్రేటర్ విశాఖ

### రాజశేఖరరెడ్డికి ఒకింత ఊరట అధిష్టానం మన్ననలు పొందుటకు మరెక్కువ అవకాశం



బహిర్గతంగా కనబడ్తుండగా పార్టీ మనుగడ రాబోవు రోజుల్లో ఏమౌతుందోనని కార్యకర్తల్లో అధికశాతం భయపడుతున్నారు. కార్యకర్తలే పార్టీలకు బలం వారే స్థానిక సంస్థల ఎన్నికల్లో తలోదారి పట్టి మోజార్టీ తగ్గుటకు కారణమవుతున్నారని ప్రాంతీయవారీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయంగా అనేక క్లిష్ట పరిస్థితుల నెదుర్కొనుటకు ముందున్న సమయం బహుతక్కువ, కాబట్టి గాలి అనుకూలత తగ్గుతున్నట్లు కనబడుతున్న ఇప్పటినుండే తగిన ప్రణాళికలతో ప్రజా మనస్సుల్లోకి దూసుకుపోయేటట్లుండాలని స్వపక్షంలోనే ఋకలుకలు రాబోవు శాసన సభా ఎన్నికలకు ఇప్పటినుండే జాగ్రత్త పడాలంటే వర్గ విబేధాలను తక్షణం పరిష్కరించు దిశగా ముఖ్యమంత్రి పావులు కదపాలని పార్టీలో సీనియర్లు అంటున్నారు. పార్టీని బలపర్చుటకు కఠిన నిర్ణయాలు తప్పవని తెలుస్తోంది. వాటిని స్థానిక నాయకులే విధంగా తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి!

## వారు కనుగొన్నది ... జీసస్ 'సమాధి'నా?



***ఆంగ్ల సినిమా టైటానిక్ దర్శకుడు జేమ్స్ కామెరాన్ ప్రకటనపై ఒక విశ్లేషణ...***

*న్యూయార్క్‌లో విడుదలైన వార్తగా చెప్పబడింది. క్రైస్తవ మత ప్రవక్త జీసస్ సమాధిని కనుగొన్నామని చెప్పారు. ఆయనకు మేరీ మేగ్దలీన్‌తో వివాహమైందని, జూడా అనే మగబిడ్డ కూడా ఉన్నాడనీ చెప్పారు. వారి సమాధులను కూడా గుర్తించినట్లు చెప్పారు. "డావెన్సీకోడ్" ఆంగ్ల సినిమాకు కొనసాగింపుగా జేమ్స్ కామెరాన్ "లాస్ట్ టూంబ్ ఆఫ్ జీసస్" పేరుతో లఘు చిత్రాన్ని రూపొందించానని చెప్పారు. ఈ వివరాలన్నీ వెల్లడి చేయుటకు న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీని వేదికగా చేసుకున్నట్లు చెప్పారు. సమావేశంలో విలేకరులు, పరిశోధకులు పాల్గొన్నట్లు చెప్పారు. లఘు చిత్ర నిర్మాణంలో ఇశ్రాయేలీ పురాతత్వ శాస్త్రవేత్త సిమ్చాజాకోబోవిని సహకారం తీసుకున్నట్లు ప్రకటించారు. జేమ్స్‌కామెరాన్ తన వాదనకు మద్దతుగా సున్నపురాయితో చేసిన రెండు పెట్టెలను ఆయన చూపించారు. వీటిలో కొన్నేళ్ల క్రితంవరకూ జీసస్, మేరీ మేగ్దలీన్ అస్తికలు ఉండేవని చెప్పారు. ఇదీ వార్త సారాంశం. ఇదే వార్తలో జీసస్ సమాధినుండి మూడురోజుల తరువాత పునరుత్థానం పొంది స్వర్గానికి వెళ్లారని క్రైస్తవులు విశ్వసిస్తారని వ్రాయబడింది.*

*జీసస్ సమాధిని కనుగొన్నామని చెప్పిన కామెరాన్ ప్రకటన దీనికి విరుద్ధంగా ఉండటం గమనార్హమని వ్రాయబడింది. ఇంతవరకూ ఆసాంతం చదివారని తలస్తూ పైవార్తను, బైబిలు ప్రామాణికంగా విశ్లేషిస్తూ చూద్దాం...*

6లో...

## నాయకుల భిన్న ప్రకటనల మధ్య ఎమ్మెల్సీలు



క్రైస్తవనాడు ప్రతినిధి - హైదరాబాద్: ఎట్టకేలకు సుమారు 2 దశాబ్దాల తర్వాత శాసనమండలి పునరుద్ధరించబడింది. కాంగ్రెస్ హయాంలో ఇవి జరగటంవల్ల ఆ పార్టీకి శాసనమండలిపై గల ప్రేమ కనబడ్తుందని మేధావులు అంటున్నారు. అందుకు భిన్నంగా చంద్రబాబు రాబోయే శాసన సభలో తమకు అధికారమిస్తే శాసనమండలి రద్దుచేయుటకు అవకాశమున్నట్లు చెప్పకనే చెబుతున్నారు. తద్వారా ప్రజలు, మేధావులు ముందుముందేం జరగనుందోననే గలిబిలికి లోనగునట్లు కనబడ్తుంది. ప్రజల్ని అయోమయానికి గురిచేసే అటువంటి ప్రకటనలు చేయుట ఎంతవరకు సమంజసమని స్వపక్షంలోనే చర్చలకు దారితీసినట్లు వినికిడి. అధికార పక్షానికి దీనివల్ల విమర్శలకు అవకాశమిచ్చినట్లైందని స్వపక్షంలోనే ప్రముఖులు అభిప్రాయంగా ఉంది. ఎలాగైతేనేం మొత్తానికి శాసనమండలి ఎన్నికలకు అంతా సిద్ధమైంది. ముందు ముందు రోజులే ఇటువంటి వాటికి సమాధానం చెప్తుంది. చూడాలి ఏమౌతుందో... అంతకుమించి ప్రజలేం చేయలేనివారిగానే ఉంటున్నారు. ప్రజాప్రతినిధులకు ప్రజలు భాగోగులు బాగా గుర్తొచ్చేది ప్రతి 5 సం॥ ఒకసారే కదా! ఎన్నికయ్యే మేధావులు, నిష్టాతులైనవారైనా ప్రజాసమస్యలకు పరిష్కారం చూపగలరంటారా? చూపాలనే ఆశిద్దాం...

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన**



# అభిషిక్తుడు

(మొదటి పేజీ తరువాయి...)

అంతేగాని లోకరాజులతో శారీరకంగా యుద్ధం చేసి రాజ్యాన్ని స్థాపించి పరిపాలించు రాజుగా బైబిలందెక్కడను ప్రభువుని గూర్చి వ్రాయబడలేదు. శారీరకంగా ఎంతటి ప్రసిద్ధులైన రాజులైనను పరిపాలించునవి కొద్ది సంవత్సరాలేనని మనకు తెలియంది కాదు. ప్రభువును ఆలాగు తలస్తే ఆయన పరిపాలన మొదటి శతాబ్దంలోనే అంతమై యెండెడిదనేది వాస్తవ దూరం కాదు. ఆలాగు జరుగుట ప్రవచనాల నెరవేర్పుకాదు. ప్రవచనం ఆయన రాజ్యం అంతం లేనిదని వ్రాయబడింది. యుగ యుగములు అభిషిక్తులైన ప్రభువు పరిపాలనగావిస్తారని యేసుక్రీస్తు పుట్టక పూర్వమే ఆయనగూర్చి వ్రాయబడింది. ఆ నెరవేర్పు ఆయన జన్మించి, పరిశుద్ధంగా జీవించి, పరిశుద్ధతతో కూడిన తన రక్తాన్ని చిందించుటవలన నెరవేరింది. ఆనాడు ఆయన స్థాపించిన రాజ్యం నేటి వరకు వర్ధిల్లుతోందని మనకు తెలుసు. ఆ రాజ్యానికెన్నటికి అంతం లేదనియు వ్రాయబడింది. అందువల్ల ఆయన స్థాపించిన రక్షణ పూర్వక ప్రేమ సామ్రాజ్యం ఏనాటికైనా వర్ధిల్లు తూనే ఉంటుందని లేఖనాన్ని బట్టి మనం నమ్మవలసియుంది సుమా! లేఖనాన్ని చూద్దాం

**ఆ రాజులకాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దానిపొందిన వారికి గాక మరెవరికినీ చెందదు....అది యుగముల పర్యంతము నిలుచును** (దాని 2:44).

ప్రియులారా! పైదేవుని వాగ్దాన పూర్వక ప్రవచనం మన ప్రభువైన యేసుక్రీస్తులో నెరవేరినట్లు మనం లేఖనాలందు తెలుసు కుంటున్నాం. ఆనాడు ప్రభువు స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం ఆనాటినుండి నేటివరకు అప్రతిహతంగా కొనసాగుతున్నట్లు మనకు స్పష్టంగా కనబడుతుంది. ప్రభువు స్థాపించిన రాజ్యం ఏమిటని మనమాలోచిస్తే...

**నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను** (యోహాను 18:36).

దానియేలు నందున్న వచన నెరవేర్పు మనకు పైవచనంలో ప్రభువు పలికిన మాటలనుబట్టి నెరవేరినట్లు కనబడుతుంది. ఆ రాజ్యములో పాలివారముగా ఉండునట్లు పిలవబడిన వారే క్రైస్తవులు. క్రీస్తునామాన్ని ధరించుకున్నవారని మనకు లేఖనాల ఆధారముంది. దానియేలునందున్న లేఖనంలో ఆ రాజ్యము పొందిన వారికి గాని మరెవరికిని చెందదని చెప్పబడుట వలన క్రీస్తురాజ్యం క్రైస్తవులకే చెందుతుందనేది లేఖనదూరం కాదు. ప్రభువింకను సెలవిస్తూ సత్య సంబంధియైన ప్రతివాడును నామాట వినుననెను (యోహాను 18:38). సత్యసంబంధి అవుటెట్లు అని మనం గ్రహించుకోవాలంటే **నీ వాక్యమే సత్యము** (యోహాను 17:17), దేవుని వాక్యమును సత్యమని ప్రభువు ప్రకటించుటచే ఆ వాక్యము బైబిలుగా మనకనుగ్రహింబడినదిగా తలచి మనము ఘనపరుస్తున్నాము. పై కారణాలవల్ల మనం క్రైస్తవులుగా జీవిస్తూ ప్రభువును <u>అభిషిక్తునిగా</u> కీర్తిస్తున్నాం. ఆ రాజ్యానికి రాజుగా <u>అభిషిక్తుడైన</u> ప్రభువును మహిమ పరస్తున్నాం. క్రైస్తవులముగా ఆయన రాజ్యంలో పాలివారంగా ఉంటున్నాం. <u>ఆయన రాజ్యం పరలోక సంబంధమైనదని మనం నిత్యం గుర్తుంచుకోవాలి. ఈ లోకాశలను విసర్జించాలి.</u> మంచి పౌరులంగా అందరకును ఆదర్శ ప్రాయులంగా మనల్ని మనమే కనబర్చుకోవాలి.

మన కుటుంబాలలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియునట్లు మనకు మ్వంతలోనే ప్రయత్నించాలి. ప్రజలలో శాంతి సమాధానాలను సహోదర భావాలను పెంచి పోషించుటకు మన వంతు కృషి మనం చేయాలి. దేశ సార్వభౌమత్వాన్ని నిలువుటలో మనం నిత్యం జాగరూకత కలిగియుండాలి. దేశం అలా ఉంటే ఆశీర్వదింపబడుతుందనేదిమ లేఖన సాక్ష్యం. అనేక దేశాలకు ఇటువంటి విషయాలలో మన దేశమే మార్గదర్శకం కావాలని ఇప్పటి నుండే ప్రయత్నిద్దాం.

- ఆమెన్ (అట్లవును గాక)


వశిష్ట యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| 1-9-286/2, | 2-5-305/ ఐబి లేన్, |
| బస్టాప్ దగ్గర, | నక్కలగుట్ట, హనుమకొండ, |
| రామనగర్ గుండు, | వరంగల్-506001, |
| హైదరాబాద్-500044 | ఫోన్ : 0870-3209080 |
| ఫోన్ : 040-27074090, | 9394608090, |
| 9393608090, 9247802007 | 93463 57360 |


# డా॥ లూక్ జీసస్ హీల్స్ మినిస్ట్రీస్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో... 'హోలీ ఫైర్ ఫెస్టివల్స్'



సభాకార్యక్రమాలను వివరిస్తున్న డా॥లూక్

క్రైస్తవనాడు, విశాఖపట్నం : విశాఖపట్నం, రైల్వే కోపరేటివ్ గ్రౌండ్స్‌లో ఫిబ్రవరి నెలలో ఘనంగా జరిగాయి. ముఖ్య ప్రసంగీకులుగా బ్రదర్ ఐజయా, ( బ్లైండ్‌మేన్, బిట్రగుంట వాస్తవ్యులు) వారు విచ్చేశారు. 3 దినాల సభలలో బలమైన దేవుని వ్యాక్యాన్ని అందించారు. జో కూపర్ ముఖ్యఅతిథిగా సభలలో పాల్గొన్నారు. డా॥ లూక్ విశాఖ ప్రాంతవాసులకే కాకుండా అనేక జిల్లాలలో గల క్రైస్తవులందరకును సుపరిచితులే. దైవకార్యాలు జరిపించుటలో బహు ఆసక్తి కలవారిగా ఆయనను గూర్చిన సాక్ష్యం బహుబలంగా వినిపిస్తుంది. ఆయన జనవరిలో కూడా సభలను దిగ్విజయంగా ప్రభువు కృపతో జరిపినట్లు విశాఖవాసులైన క్రైస్తవులకు తెలిసిన సంగతే. ఆయన జరుపు సభలన్నియు ఆశ్చర్యకరరీతిలో ఎటువంటి ఆటంకం లేకుండా (విదేశీయులు వచ్చినను) జరుగుటకు కారణం సంఘస్థుల ప్రార్థనలవలననే అని ఆయన వినమ్రంతో సంఘస్థులను గూర్చి చెప్పారు. సభలు విజయవంతమగుటకు కారణం ఆయన మరియు సంఘస్థులందరును కూడి ఏకభావంతో ప్రార్థించుటవలన ప్రభువు వారికి అనుగ్రహించిన కృపగా వారు ఆనందంతో చెప్పారు. సభలు ఘనంగా నిర్వహించబడుటకు ప్రార్థన మరియు వాక్యాన్ని ప్రకటించాలనే ఆసక్తి కలిగియుండుట కూడా కారణమని చెప్పారు. 3 రోజులు జరిగిన సభలకు విశ్వాసులు తరలివచ్చారు. సభా ప్రాంగణమంతా నిండిపోయింది. చోటులేక అనేకులు అవకాశం ఉన్నచోట్ల నిలబడి మరీ సువార్తను విన్నారు. సాయంకాలం వేళ, హైవేకు దగ్గర అయినను ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా సభకు వచ్చిన విశ్వాసులు క్రమశిక్షణ కనబరిచారు. క్రీస్తు మహిమను సభలో పాల్గొన్నవారు కనబరిచారని సభలను చూచువారికి ఇట్టే తెలుస్తుంది. సభను మహిమకరంగా జరిగించిన డా॥ లూక్ మరియు వారి సంఘాల కొరకు క్రైస్తవులందరు ప్రార్థించవలసి వుంది. ముందు ముందు మరెన్నో సభలకు ఆయన ఆయత్తపడియున్నట్లు చెప్పారు. వాటికొరకు ప్రార్థించమని చెప్పారు. బ్రదర్ జోకూపర్ గ్రీటింగ్స్ తెలిపి, ప్రభువును గూర్చి వివరించారు. ప్రభువును గూర్చి వివరిస్తూ గ్రీటింగ్స్ తెలిపిన విధానం తమకు సంతోషాన్ని కలిగించిందని సభికులందరు ఏకగ్రీవంగా చెప్పారు. క్రైస్తవసభలెవ్వరు జరిపినను తారతమ్య బేధాలు లేకుండా అందరూ కూడి రావాలని, జయప్రదం చేయాలని అనేక క్రైస్తవ విశ్వాసుల అభిప్రాయంగా ఉంది. ఆలాగు జరగాలనే ప్రార్థిద్దాం...



అతిథిగా వచ్చిన విదేశీ ప్రసంగీకులు జోకూపర్ భార్యతో డా॥లూక్


శుభవార్త

పదిమందిని చందాదారులుగా చేర్పించండి. ఒక సంవత్సరం పాటు 'క్రైస్తవనాడు'ను ఉచితంగా పొందండి.

ఎడిటర్‌ను సంప్రదించండి



ఉచితం!

'ప్రభువునందు నిద్రించిరి'

క్లుప్తంగా వ్రాసిపంపిన మరణవార్తల ప్రచురణ ఉచితం... చందాదారులకు మాత్రమే

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 13 ఫిబ్రవరి 16-28, 2007

## దేశాభివృద్ధిలో క్రైస్తవుల పాత్ర!

క్రైస్తవనాడులో వ్రాయబడుచున్న ఆర్టికల్స్‌పై అనేకులు చూపిస్తున్న ఆదరాభిమానాలను బట్టి ప్రభువైన యేసుక్రీస్తుద్వారా తండ్రియైన దేవునికి స్తోత్రములు. మీకు వందనములు, ఆంధ్రా అంతటి నుండి క్రైస్తవనాడు పై ఆదరణ దినదినం పెరుగుతుందని తెలుస్తుంది. అందరకు మేలుకరంగా వ్రాయబడుచున్నాయని, తెలియని విషయాలు ఎన్నో తెలుస్తున్నాయని, యదార్థంగా రచనలు సాగుతున్నాయనే విషయం ఆలోచించువారికి అర్థమవుతుందని, మరిముఖ్యంగా బైబిలును అత్యంత ఆశ్చర్యకరంగా వివరిస్తుందని ఎందరో మాకు ఫోన్‌లలోను, ఉత్తరాలద్వారాను తెలియజేస్తున్నారు. అందునుబట్టి ప్రభువును ఘనపర్చుటలో మా బాధ్యత మరింత పెరిగిందని ప్రభువు వారిద్వారా తెలియపరచారని భావిస్తూ మరింత జాగరూకతతో ఉంటున్నాం. రచనలు వ్రాయుటకు తగు సమయం కుదిరి సద్వినియోగం అగునట్లు మా కొరకు మీ మీ సంఘాలలోను, కుటుంబ ప్రార్థనలలోను గుర్తుచేసుకోవాలని వినమ్రంతో తెలియజేస్తున్నాం. మీకేమైనా ఆలోచనలు పత్రిక మేలుకరంగా తీర్చిదిద్దుటకు వస్తే మాకు వెంటనే తెలియజేస్తారు కదూ... రాబోవు సంచికలలో మనకును దేశసార్వభౌమత్వానికి మేలుకరంగా ఉండునట్లు కొత్తకొత్త ఆర్టికల్స్ రాబోతున్నాయి. క్రైస్తవులు దేశాభివృద్ధిలోను, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుటలోను ముందుంటారని తెలియజేయునట్లు జీవించాలని ఆశిస్తున్నాం. మనమలా ఉండుటే తండ్రియైన దేవునియందు మనకాశీర్వాదం. క్రైస్తవులు దేశసౌభాగ్యంలో పాలివారని అందరకు తేటగా కనబడునట్లు మనం జీవించాలి. అటువంటి గొప్పసాక్ష్యం మనందరం కలిగియుండుటే దేవునియందు మనకాశీర్వాద కారణం. అటువంటి సహాయం దయచేయు క్రీస్తు ఎల్లప్పుడును మనకు తోడైయున్నారనే లేఖనాన్ని గుర్తుంచుకుంటూ ప్రార్థించుటే మన కర్తవ్యం. దేవుని కార్యములయందు ఆసక్తి కలిగి ఉందాము. దేశసార్వభౌమత్వాన్ని ఎల్లవేళలా కాపాడుటకు సంసిద్ధులుగా ఉండువారిలో క్రైస్తవులూ ఒకరని ఎలుగెత్తి చాటుదాం!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

1

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

మానవ విజ్ఞానం ఇప్పటికే ఎంతో ఎదిగిందని మనకు తెలుసు. విజ్ఞానమెంత ఎదిగినా మన నివాసయోగ్యమైన భూమిని గూర్చి తెలిసింది కొంతేనని శాస్త్రజ్ఞులు చెప్తారు. భూగోళాన్ని గూర్చి ఆలోచిస్తే శాస్త్రపరంగా ఇప్పటికే అనేక ఆశ్చర్యకర సంగతులు తెలుస్తున్నాయి. కొన్నిటిని వరుసగా తెలుసుకుంటూ పరిశుద్ధ గ్రంథమైన బైబిలునందు భూమిని గూర్చి వ్రాయబడియున్న లేఖనాలతో సరిపోల్చుటయే ఈ వ్యాసముఖ్యోద్దేశం. బైబిలునందున్న వచనాలు దైవప్రేరితాలని క్రైస్తవులమైన మనం నమ్ముతాం. అందునుబట్టి వ్రాయబడిన లేఖనాలు భూమిని గూర్చి ఏమి చెబుతున్నాయో కూడా మనం తెలుసుకుందాం. దేవుడే సృష్టికి కర్తని ఆస్తికులు నమ్ముతారు. కాబట్టి సృష్టిలో ఒకభాగమైన ఈ విశ్వంను గూర్చియు, అందున్న నక్షత్ర గ్రహ రాశులను గూర్చియు దేవుడే బయలు పర్చాలి. అలా ఆయన బయల్పరచిన తన పరిశుద్ధ ప్రవక్తలచే వ్రాయించి భద్ర పరచి నేడు సమస్త మానవ కోటికి అందించిన బృహత్తర గ్రంథ రాజమే బైబిలని క్రైస్తవుల నమ్మకం. అందువలన మనం నివసించే భూగోళాన్ని గూర్చి శాస్త్రవేత్తల అభిప్రాయాలను దేవుని లేఖనాలతో సరిపోల్చుతూ వ్రాయాలనే మా సంకల్పాన్ని బలపరచుటకు ప్రార్థన చేస్తారు కదూ... ఈ శీర్షిక తదుపరి సృష్టిని గూర్చియు వివరిస్తూ సాగుతుంది.

మానవ నివాసయోగ్యమైన (ఇతర జీవజాలములు కూడా) భూగోళ వివరాలు శాస్త్రపరంగా...వయస్సు సుమారు 460కోట్ల సం।రాలు. వ్యాసం సుమారు 12,756 కి.మీ. ఖండాలు 7, దేశాలు 192, జనాభా సుమారు 650 కోట్లు. సూర్యకుటుంబంలో పరిమాణం ప్రకారం చూస్తే ఐదవస్థానం. సూర్యుని నుంచి మూడవ స్థానం. 30 వంతులు మాత్రమే నేలవుంది. మిగతా 70 వంతులు సముద్రమే. ఆ 30 వంతులలోనే కొండలు, గుట్టలు, చెట్లు, జంతువులు, మనం నివసిస్తున్నాం. భూమిపై తప్ప మరేగ్రహంలోనూ జీవజాలం మనుగడ సాగించలేదని నేటి పరిశోధనల వలన తెలుస్తుంది. రాళ్ళతో నిండిన గ్రహాలలో కెల్లా భూమి పెద్దది. మొదట్లో చాలా వేడిగా భూమి ఉండేదని కాలక్రమంలో చల్లబడిందని శాస్త్రవేత్తల అభిప్రాయం. ఆ సమయంలో వాతావరణంలోగల నీటిఆవిరి ద్రవరూపంలోకి మారుటవల్ల నదులు, సముద్రాలు, అరణ్యాలు ఏర్పడ్డాయని చెప్పారు. భూమిలోపలికి వెళ్తున్న కొలది 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ప్రతీ కిలోమీటరుకు పెరుగుతుంది. అలా భూకేంద్రం వరకు వెళ్తే 3, 870 సెల్సియస్ డిగ్రీలు ఉంటుంది. అంటే ఇనుమైనా, శిలలైనా కరిగిపోయేటంత ఉష్ణోగ్రతగా శాస్త్రవేత్తలు చెప్తుంటారు. భూమిని ఒక పెద్ద ఉల్లిపాయతో పోలుస్తారు. అనేక పొరలున్నాయని తెలియజేశారు. మనకు ఇప్పటివరకూ తెలిసినవి కాకుండా ఇంకా తెలియని విషయాలు ఎన్ని ఉన్నాయో అని పరిశోధనలు సాగుతూనే వున్నాయి. పైపొర కేవలం 66 కిలోమీటర్ల మందం గలది. దానిపై మాత్రమే మనం జీవిస్తున్నాం. దాన్ని యాపిల్ పండుతో పోలిస్తే పైతొక్కతో సమానంగా చెప్తారు. ఆలోచిస్తే ఇది మనకెంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ పొరమీదనే మహాసముద్రాలు వున్నాయి.

పై ఉపరితలం నుండి కేంద్ర భాగానికి 6,378 కిలో మీటర్లని అంచనా. భూగర్భంలోగల టెక్టానిక్ పేట్ల కదలికల వల్ల ఒకే నేలగా నున్న భాగాలు విడిపోయి ఖండాలు ఏర్పడ్డాయని అంటారు. అలా ఏర్పడినవి కొన్ని తిరిగి కలిసాయని, అలాంటి కలయిక వల్లే మనదేశం ఆసియా ఖండంతో కలిసిందని అంటారు. అలా కలిసినప్పుడే హిమాలయాలేర్పడ్డాయని చెప్తారు. ఇన్ని ఆధిక్యతలతో సూర్యకుంటుంబంలో భూమి విరాజిల్లుతోంది. సూర్యుని చుట్టూ ఒక సెకనుకి 27.79 కిలోమీటర్ల వేగంతో తిరుగుతోంది. అలా తిరుగుతూవున్నందువల్ల సంవత్సరాల లెక్క కడుతున్నాం. సంవత్సరానికి 365.2425 రోజులు పడుతుంది. మనం రోజుకి 24 గంటలుగా లెక్కిస్తాం. కాని రోజుకి 23 గంటల 56 నిమిషాల 4.09 సెకన్లు మాత్రమే సుమా!

భూమి బరువు ప్రతిరోజూ అంతరిక్షం నుండి పడే ధూళి వల్ల 124 టన్నులు పెరుగుతుందని అంచనా. దాన్ని కుప్పలా వేస్తే సుమారు రెండతస్తుల భవనమంతఉంటుంది. భూమి తన కేంద్రం వద్దకు ఆకర్షించే శక్తిని బట్టి దాని బరువు 5,88,30,00,00,00,00,00,00,00,000 టన్నులుగా శాస్త్రవేత్తలు లెక్కించారు. మథర్స్‌డే, ఫాదర్స్‌డే ల లాగా భూమికి ఒక 'డే' వుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22 ను ధరిత్రి దినోత్సవంగా జరుపుతున్నారు. క్రీస్తు శకం 1970లో అమెరికాలో మొదలైనప్పటినుండి ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు. ఇంతవరకు భూమిపై నమోదైన అతి <u>తడి ప్రాంతం</u> కొలంబియాలోని లోరో. ఏడాదికి 523.6 అంగుళాల వర్షం కురుస్తున్న ప్రాంతమది. <u>పొడిచోటు</u> చిలీ లోని అరికాలో ఏడాదికి 0.76 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదవుతుంది. ఇలా వర్షం కురిస్తే ఒక టీ కప్పు నిండుటకు వందేళ్ళు పడుతుందని చెప్తారు. <u>అతి చల్లని</u> ప్రాంతం అంటార్కిటా లోని వోస్టాక్. అక్కడ క్రీస్తుశకం 1983 జూలై 21న -89 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. <u>అతి వేడి</u> క్రీస్తుశకం 1922 సెప్టెంబర్ 13న 57.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత లిబియాలోనని ఎల్ అజీరియా ప్రాంతంలో నమోదైంది. ప్రపంచం మొత్తం మీద ఏటా 1.05,000కిలోమీటర్ల విస్తీర్ణం అడవులు తరిగిపోతున్నాయి. భూమ్మీద ఉన్న మొత్తం మంచులో 90 శాతం వరకు అంటార్కిటా లోనే వుంది. భూగోళాన్ని గూర్చి శాస్త్రవేత్తలు తెలియజేసిన దాంట్లో కొంతశాతం చదివారని నమ్ముతున్నాం. ఈ వివరాలన్నియు మనలో అనేక కుటుంబాల్లోగల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని భావిస్తూ సేకరించి వివరించాం. ఇక దైవగ్రంథమని క్రైస్తవులు తలచే బైబిల్ నందేముందో తెలుసుకుంటూ భూమిని సృష్టిని గూర్చి గల లేఖనాలను పరిశోధిస్తూ తెలుసుకుందాం. చదివి అవి తెలియని వారికి మీరు తెలియజెప్పాలని ఆశిస్తూ... (ఇంకావుంది)

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

KSM

MARRIAGE BUREAU

TRAVELS (Abroad Services)

MARINE ACADEMY







D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**

**మీ మాట- మా మాట**

పాఠకులపేజీ
మీ ఉత్తరాలకై
వేచి వున్నాం.

**మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.**

**'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించండి! చందాదారులై ప్రోత్సహించండి !! ప్రకటనలిచ్చి సహకరించండి!**

# వ్యభిచారం వ్యక్తిగతమా?

**సైమన్ డేనీ**

(గత సంచిక తరువాయి...)

ఏ మాత్రం నీతి, నిజాయితీ, జ్ఞానం, ముందు చూపు లేకుండా వ్యభిచారానికి లైసెన్స్‌లు ఇవ్వాలని కొందరు కోరుట చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. అంటు రోగాలు, మరణకరమైన ఎయిడ్స్ వస్తుందని తెలిసినా ఏమీ భయపడన వసరం లేకుండా అనేకులు ప్రవర్తించుట చూస్తున్నాం.

భర్తకు బీపీ అనో, షుగర్ రోగం అనో, అసలు యింట్లో ఉండడనో, పెద్ద ఆఫీసర్ మరి ఆరు నెలల కొక్కసారే యింటికి వస్తాడనో, భార్య ఆరోగ్యం మంచిది కాదనో, నలుగురు పిల్లల తల్లి ముసలి దైపోయిందనో- స్త్రీ పురుషులిద్దరికీ ఎంతో తెలివితో కూడిన, అందరినీ ఒప్పించే విధంగా ఈ అక్రమ సంబంధాలకు అనేక కారణాలను చెప్తుంటారు. ఈ విధంగా ఈ వ్యభిచారాన్ని అభివృద్ధి చేస్తున్నవార నేకులు. అటువంటివారెవరైనా చివరికి తమకు ఆ గతే పడుతుందన్న ఆలోచన జ్ఞానం లేనివారిగా కనబడుతారు సుమా!

కొబ్బరికాయ వుందంటే దేవుడి గుళ్లో ఇవ్వచ్చు లేదా ఇంట్లో వచ్చడి చేసుకోవచ్చు. గొడుగుందంటే ఎండకూ వానకూ వాడవచ్చు. కాని ఈ శరీరం అనేది ఎక్కడ బడితే అక్కడ ఎవరితో కావాలంటే వారితో యిష్టం వచ్చినట్లు వాడుకునేది లేదు. శరీరం దేవునిది ***'కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి'*** రోమా 12.1 పెళ్ళి అయిన వారు ఈ శరీరాన్ని స్వంత భాగస్థులతో పంచుకోవాలి. పెళ్ళి అయినా అవ్వక పోయినా, ఈ శరీర విషయంలో ఉద్దేశ్యం ఒక్కటే. దేవుని ఆత్మకు ఆలయం. నీ స్వంత కుండలో నీళ్ళు పానం చేయమన్నాడు. దేవుడు-అంటే నీ స్వంత భార్య, భర్త శరీరాన్నే అనుభవించమన్నాడు. వ్యభిచారం, జారత్వం మొదలగు దుర్మార్గ పనులు జరిగే అవకాశం ఉంది గనుక ప్రతీ వ్యక్తికి స్వంత భార్య వుండాలని పౌలు చెప్తున్నాడు.

ఎప్పుడైతే దేవుడు చెప్పినట్లు చేయరో, వారి వల్ల కొంతమంది నాశనం అయిపోవుటకు అవకాశం ఉందని గుర్తెర గాలి. ఊర్లే విడిపోతాయి. ఏ పాపం ఎరుగని భార్య, భర్త, పిల్లలు వీధిన పడతారు. వార్తా పత్రికలు, రేడియోలు, టీవీలు అన్నీ ప్రతీరోజు ఘోష పెడుతూనే వున్నాయి. అటువంటి కార్యాల వల్ల సంఘాలు పాడవుతాయి. సంస్థలు మూయబడతాయి. అనేకమంది అనాధలు, విధవరాండ్రు, రోగులు, వికలాంగులు రోడ్డున పడతారు. క్రీస్తు నామానికి అవమానం కలుగుతుంది. సంఘానికి సిగ్గు అవమానం కలుగుతుంది.

ఒక్కసారి యేసుక్రీస్తు,చేతిలో కొరడాలతో యెరుషలేము దేవాలయానికి వెళ్ళి, దైవరోషంతో, నీతికోపంతో- "నా తండ్రి యింటిని దొంగల గుహగా చేసారు. బయటకు పొండి" అని కొరడా ఝుళిపించాడు. అందరూ పారిపోయారు. ఈ రోజు, ఇపుడు మన శరీరమనే ఆయన ఆలయాన్ని దొంగల గుహగా గాని, వ్యభిచార కోరికకు చోటిచ్చేదిగా గానీ మలచకుండా ఉంచుట మేలు. ఆలాగు కోరికలతో జీవించువారిలో దేవుడు నివాసం చేయరు. ఆయన వాక్యమనే కొరడాను ఆలాగు జీవించువారిపై కదుపు తారు. వినేవారు బాగుపడతారు. లేకుంటే- 'వ్యభిచారులైనను, పురుష సంయోగులైనను, జారులైనను.... దేవుని రాజ్యానికి వారసులు కానేరరని చెప్పిన ఆయన మాట ప్రకారం నిత్య నరకానికి వెళ్తారు. మన శరీరం మన యిష్టం అనుకునే మూర్ఖత్వం మనం కలిగివుంటే తగిన శిక్ష మనమే అనుభవిస్తాము. దేవునితో జీవించాలనుకుంటే ఓ మార్గం వుంది. వ్యభిచారం చేస్తూ, జీవితాన్ని నాశనం చేసుకుంటున్న ఎవరికైనా ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినది ఒక్కటే.... -"నీవు వెళ్ళి ఇక పాపము చేయకు....నేను నీకు శిక్ష విధింపను' ఆలాగు వున్నవారెవరైనా సరే, వారెంతటి వారైనా సరే ప్రభువు సన్నిధిలో మొకరించి రక్షించమని మొరపెడితే, చెవులుండి వినగలిగిన దేవుడు వారి ప్రార్థనలు వింటారు.

**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి. కాంట్రాక్టు ఆరు నెలలు/ ఆ పైబడినదై ఉండాలి.**

**సంప్రదించండి! బలపరచండి!!**

ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:**

పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ.600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

**క్లుప్త ప్రకటనలు:**

పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ.300లకే ప్రచురిస్తాం.

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు



- ఎడిటర్

# సంస్థల అధిపతులు, పాస్టర్లు, సువార్తికులనే వాళ్లు చేస్తున్నది సువార్తా? (2)

**ప్రియులారా!**

సువార్తను గూర్చి మునుపటి క్రైస్తవనాడులో వ్రాయబడిన వాటిని మీరు చదివి గ్రహించారని నమ్ముతున్నాం. సువార్త అంటూ బయలుదేరుపైన చెప్పబడిన కేటగిరీలవారు చేస్తున్నది సువార్త కానేరదు. ఎవరైనా క్రైస్తవుల ఇండ్లకెళ్తూ బైబిలును గూర్చి మాట్లాడుట వారిని క్రీస్తులో బలపరచుట మాత్రమే. వారికి క్రీస్తును గూర్చి బలమైన ఆహారమందించుట మాత్రమే గాని సువార్త కానేరదు. విశ్వాసులకు మందిరాలలోను గృహ కూటములోను బోధించుటకు కాపరులకు చాలా సమయం ఉంటుంది. అపుడు సమయాన్ని దుర్వినియోగం చేయువారిగా అనేకమంది కాపరులున్నారని చాలా ప్రాంతాలలో క్రైస్తవులు చెప్తున్నారు. మందిరాల్లో దేవుని వాక్యం బోధించి బలపరచుటకు అధిక సమయం ఇచ్చుటలేదని ఈ మధ్యకాలంలో అత్యధికులు అనుకుంటున్నారు. బైబిలుయందు ఆసక్తిగల క్రైస్తవులు ఈ విషయంలో తమబాధను వ్యక్తం చేస్తున్నారు. అనేకచోట్ల విశ్వాసులు వారి కాపరులను గురించి చెప్తూ వారి ఆరాధన అంతయు సక్రమంగానే ఉంటుంది కాని ప్రాముఖ్యమైన వాక్యానికి తగినంత సమయం కేటాయించుటలేదనే అపవాదును వేస్తున్నారు. అలాంటి వారెవరైనా ఇప్పటినుండైనా కనీసం వాక్యానికి తగినంత ప్రాముఖ్యత ఇవ్వాలని తెలుసుకోవాలి. వాక్యమే మన జీవితాలలో వెలుగును నింపేది. ఆ వాక్యమే మన ఆత్మలను రక్షించేదని గ్రహించుకోవాలి. కాపరులు వేరొక కాపర్ల ఆధ్వర్యంలో నడిపింపబడు విశ్వాసుల ఇండ్లకు వెళ్ళి బైబిలును గూర్చి మాట్లాడుతూ వారిని తమవైపు ఆకర్షించుకొనుటకు ప్రయాస పడుతున్నారని అనేకచోట్ల విశ్వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అలా ఒకరిచే నడిపింపబడు వారి దగ్గరికి వేరొక కాపరి వెళ్లి ఆహ్వానించుట తగనిపని. అందువలనే కాపరుల మధ్య విబేధాలు ఏర్పడుతున్నాయని తెలుస్తుంది. అలా ప్రవర్తించుచు బయలు వెళ్ళినవారుంటే వారు చెప్పేది ఈ లోకంలో బ్రతుకుటకేనని విజ్ఞులు గ్రహిస్తారు. సువార్తంటే...బైబిలేం చెప్తుంది? చూడండి..

**నేను ఏ ఉపదేశ రూపకముగా సువార్త మీకు ప్రకటింతునో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న పక్షమందు ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు.** (1 కొరింధి15:2)

పై దేవుని వాక్యములో దేవుడు తన భక్తుని ద్వారా సువార్త ప్రకటించినట్లు కనబడుతుంది. ఆనాటి నుండి నేటివరకైనా, మరెప్పటికైనా అదే వరవడి సాగాలి, సాగుతుంది కూడాను. పై వాక్యంలో సువార్త అని వ్రాయబడింది కాని సువార్తంటే ఏమిటో చెప్పబడలేదు.

సువార్త వలననే రక్షణపొందుదుమని స్పష్టమవుతుంది. ఆ సువార్త వాక్యము బైబిలులో కనబడుతుంది. అది చదివి గ్రహించినవారు బోధించగా విని గ్రహించుకోవాలి. ఇంతకూ సువార్తంటే ఏంటి? బైబిలేం చెబుతుంది అని మనమాలోచిస్తే బైబిలునందు వెతికితే ... పై వాక్యానికి సంపూర్ణవివరణ 1 కొరింథి 15:3లోనే కనబడుతుంది.

**అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తమై మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను.**

సువార్తంటే బైబిలు ఏం చెప్పిందో పై వాక్యంలో చూసారు. క్రీస్తును గూర్చి పై వాక్యంలో గల మాటల అర్ధం కొత్తగా క్రైస్తవులైనవారికి కూడా వారి పాస్టర్లవల్ల తెలుస్తుంది. అవి తెలియని వారున్నారంటే వారి కాపరియొక్క బోధ సక్రమంగా లేనట్లే. ఎందుకంటే ఆ మాత్రం కూడా తెలుసుకోకుండా ఎవరూ క్రైస్తవలు అవరనేది మనకు తెలియని సంగతేం కాదు. ఆ మాటలకు అర్ధం తెలియనివారెవరు? క్రీస్తును లేఖన ప్రకారం ఎరుగని వారని మనకు సుళువుగా తెలుస్తుంది. బైబిలు ప్రకారం అన్యులని అర్ధం. సువార్త వారికి ప్రకటింపబడాలి. అపుడే సువార్తకు పరిపూర్ణత. సువార్త క్రైస్తవులకు కాదు. ఆ వాక్యాలు క్రైస్తవులకు క్రీస్తునందు బలపడుటకు ఉపకరిస్తాయి. ఇతరులకైతే రక్షణమార్గం తెలియజేస్తాయి. కాదనగల వారెవరు? ఆలోచించండి. ఇప్పుడు చెప్పండి సంస్ధల అధిపతులు, పాస్టర్లు, సువార్తికులనేవారు బయటకు వెళ్ళి చెప్తున్నది. క్రైస్తవులకా? క్రీస్తుని లేఖన ప్రకారం ఎరుగనివారికా? సభలకు వచ్చేది క్రైస్తవులా? ఇతరులా? సంఘస్థులైనా వారి బంధువులలో, స్నేహితుల్లో క్రీస్తు నెరుగని వారిని తీసుకుని వస్తారా అంటే అలాంటివారు బహుతక్కువని మనకిట్టే తెలిసిపోతుంది. బైబిలు చెప్పిన సువార్త ఇతరులకైతే వీరు ప్రొద్దున లేచిన దగ్గరనుండి, రాత్రి పడుకునే వరకు సువార్త నెపంతో తిరిగేది క్రైస్తవుల ఇంటికేనని, అందునా క్రైస్తవుల్లో ప్రముఖులైన, ధనవంతులైన వారిళ్ళకేనని అనేక చోట్ల విశ్వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వారి బోధలు మారాలి. విశ్వాసులను బలపర్చాలి. విశ్వాసులు సంతోషంతో ఇతరులనే కులను సభలకు తోడ్కొనివచ్చునట్లు చేయాలి. అపుడే క్రీస్తుని గూర్చిన సువార్త వర్ధిల్లుతుందని అనేక చోట్ల విజ్ఞులు, భయభక్తులగల క్రైస్తవులు చెప్తున్నారు. క్రైస్తవనాడు "సువార్త"ను గూర్చి అనేక ప్రాంతాలవారి చర్చను గ్రహించి, అభిప్రాయాలను క్రోడీకరించి వ్రాసినది మీకు ప్రకటించింది. చదివి మీరు కూడా మీ అభిప్రాయాలు వ్రాసి పంపగలరని ఆశిస్తున్నాం. మరింత వివరణ, మరెన్నో విషయాలను గూర్చి సంచలనాత్మకంగా క్రైస్తవనాడు వివరిస్తుంది. వ్రాయబడుతున్నవేవైనా మన ఆధ్యాత్మిక మేలు కోసమేనని మీరు గ్రహించాలని ఆశిస్తున్నాం. బైబిలుకు భిన్నంగా మేము ఏమియు వ్రాయుట లేదు, వ్రాయలేము. చదివి గ్రహించి ఆలోచించండి. మా కొరకు ప్రార్థించండి. మనుష్యులకే అనుకూలంగాకాక దేవునికి అనుకూలంగా మారుటే మరి ముఖ్యమని మనం గ్రహించుకుందాం. దేవుడు మనకా మనస్సు, ఆలోచన దయచేయునుగాక! ఆమెన్ (అట్లవునుగాక).

## తెలుసుకుందాం!

- వెస్టిండీస్ ఈ పేరువినగానే గుర్తుకొచ్చేది క్రికెట్; ఇంతకు వెస్టిండీస్ ఒక దేశమా? కాదు 9 దేశాల సమాహారం (1) సెయంట్ కిట్స్ (2) సయింట్ లూసియా 3) సెయంట్ విన్సెంట్ 4) గయాను 5) జమైకా 6) గ్రెనెడా 7) అంటిగ్వా 8) ట్రెనిడాడ్ 9) బార్బడోన్
- అత్యంత వేడిమిగల గ్రహం - బుధగ్రహం
- తొలి ఆసియా క్రీడలు ఏ దేశంలో జరిగాయి (భారతదేశం (న్యూఢిల్లీ) 1951 మార్చిలో
- టామ్ అండ్ జెర్రి ప్రఖ్యాత కార్టూన్ సీరియల్‌ను విలియంహన్నాత, జోసెఫ్ బార్బరా రూపొందించారు.
- ఎన్.ఐ.ఎఫ్.టి అంటే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ.
- మయన్మార్ రాజధాని యాంగున్ (రంగూన్)
- అన్ని జీవరాశులలోను ఉండేది కార్బన్.
- కృత్రిమ వర్షాలకు వాడే రసాయనం సిల్వర్ అయోడైడ్.
- నీళ్లలో వేస్తే మండేది సోడియం.
- ఒట్టో హాన్ ఆటంబాంబుని, పరమాణువిచ్ఛిత్తిని కనుగొన్నారు.
- విద్యుత్ బల్బులోని ఫిలమెంట్‌ను టంగ్‌స్టన్‌తో చేస్తారు.
- డి.ఎన్.ఎ.ను కనుగొన్నది వాట్సన్ అండ్ క్రిక్.
- ఇన్సులిన్‌ను కనుగొన్నది ఎఫ్. బ్యాంటింగ్.
- డబ్ల్యు.కె.రాంట్‌జన్ ఎక్సరేను కనుగొన్నారు.
- స్టెతస్కోప్‌ను లెన్నెక్ కనుగొన్నారు.
- ప్రీస్ట్‌లీ ఆక్సిజన్ కనుగొన్నారు.
- మనం ఇంద్రునిగా పిలిచే గ్రహం యురేనస్
- 1897లో డార్జిలింగ్‌లో నిర్మాణమైన జలవిద్యుత్ కేంద్రం మనదేశంలో మొదటిది.
- కారల్‌బెంజ్ (జర్మన్) క్రీ.శ. 1885లో పెట్రోలును ఉపయోగించే ఇంజన్‌ను కనుగొన్నారు.
- ఆకాశంలోని నక్షత్రాల గుంపులను 88 రాశులుగా ఆధునిక శాస్త్రవేత్తలు విభజించారు.
- నా కూతురు దొంగతనం చేసినా ఆ చేతిని నరికివేయాలి అనేది మహ్మద్ ప్రవక్త సూక్తి.
- గంటకు 70 మైళ్ల వేగంతో చిరుతపులి పరిగెడుతుంది.
- సూపర్‌సానిక్ విమానం ధ్వనివేగం కంటే ఎక్కువ వేగంగా ప్రయాణిస్తుంది.
- రామన్ ఎఫెక్ట్‌కు క్రీ॥శ॥ 1930లో నోబెల్ బహుమతి వచ్చింది.
- నాటికన్ యూనిట్లలో సముద్రాల లోతును కొలుస్తారు.

మీ... మా...
క్రైస్తవనాడు
చందాదారులై
సువార్తకు
సహకరించండి
ఆధ్యాత్మిక మేలు
పొందండి

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 98491 34647

# జీసస్ 'సమాధి'నా?

(మొదటి పేజీ తరువాయి...)

జేమ్స్ కామెరాన్ అనే పేరు బైబిలునందు యాకోబు పేరును కొంత సూచిస్తుంది. ఆయన పేరులోనే క్రైస్తవత్వం కనబడు తుంది. ఆయన క్రైస్తవుడైతే బైబిలును క్షుణ్ణంగా ధ్యానించిన వాడు కాడని ఇట్టే తెలిసిపోతుందాయన ప్రకటన వలన. అయి నను ఆయనెవరనా మనకు అప్రస్తుతమే కాని ఎవర్నైనా లోకానికి ఎత్తి చూపినపుడు వారిని గూర్చి వ్రాయబడియుంటే అవి చదివైనా చెప్పుట విజ్ఞత అనిపించు కుంటుంది. ప్రభువైన యేసుక్రీస్తు ఆశ్చర్య కరుడు. ప్రపంచానికి ఆయన శక పురుషులు. ప్రపంచంలో ఏ విధమైన ఒడంబడికలు నెర పాలన్నా క్రీస్తు శకాన్ని బట్టియే అని కాదనగలవారెవరు? ఆయన చరిత్ర పురుషులు, చరిత్రను వ్రాయుటకు ఆధారభూతుడు, మృతులలోనుండి లేచిన ఆది సంభూతునిగా మనకు తెలుసు. అంతటి మహనీయుని, దైవస్వరూపిని, చరిత్రలో ఆధారములు గల గ్రంథమైన బైబిలు ప్రకటిస్తున్న యేసుక్రీస్తుని గూర్చి సొంత కథలల్లరాదు సుమా!

తన సినిమాకు ప్రాచుర్యం కల్పించు కొనుటకు జేమ్స్‌కామెరాన్ వివాదానికి తెరతీసారని పై వార్తను చదివి గ్రహించిన వారెవరికైనా సుళువుగా తెలుస్తుంది. చరిత్రలో యేసుక్రీస్తుపైనే అనేక వివాదములు రేగుట మనం వింటున్నాం. ఆయనపై వచ్చిన వాటికి మాత్రమే బహు ప్రాచుర్యం వస్తుందనేది జగమెరిగిన నిజంగా కనబడు తుంది. ఆనాటినుండి నేటివరకు అనేక విమర్శలు ఆయనపై వస్తున్నాయి. అప్పటి రోజుల్లోనే ఆయనపై నేరారోపణ గావించ బడి శిలువకు అప్పగింపబడినట్లు బైబిలు చెప్పుటను నమ్మువారనేకులు. అంతటి అలజడికి కారణభూతులైన యేసుక్రీస్తుని, ఆయన సమాధిని ఎవరు పట్టించుకోలేదని ఈ సినిమా డైరెక్టరు చెప్పగలడా? ప్రముఖులెవరిని గురించైనా ప్రజలలో చర్చ జరుగుతుంది. కొందరు అభిమానిస్తారు, మరికొందరు విబేధించొచ్చు. అటువంట ప్పుడు అత్యంత ప్రాముఖ్యులైన యేసుక్రీస్తును ఎవరూ పట్టించుకోలే దందుమా? అట్లనరాదు. క్రీస్తుకంటే ముందు పూ ఎందరివో సమాధులు "వారి పేర్లతో" భద్రపరచబడి చరిత్రలో బయల్ప డుచున్నాయి. క్రీస్తు సమాధి అదేనని ఏ ఆధారాన్ని బట్టి ఈ సినిమావాడు నిర్ధారించాడు? ఆలోచించండి. మరణానికి ముందు మరణాన్ని జయించి లేచిన తరువాతను క్రీస్తు ఆనాటి పరిపాలకులకు, ప్రజలకు తన శిష్యులద్వారా సువార్త ప్రకటన గావించినట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. కాదనుటకు వీలుకాని చరిత్ర సత్యమని బైబిలు వలనను చరిత్రకారుల ప్రకటనల వలనను తెలుస్తుంది. జేమ్స్‌కామెరాన్ ఇంకా చెప్తూ మేరీ మగ్దలీన్ ఆయనకు భార్యం టాడు. జూడా ఆయనకు కొడుకంటాడు. ఇదెంతవరకు నిజమో ఆలోచిద్దాం...


బైబిలునందు యేసు తిరిగి లేచిన తరువాత చూచినవారిలో మేరీ మగ్దలీన్ మొదటామె. ఆమె ప్రభువుని బోధకుడా అని పిలిచిందని వ్రాయబడింది. ఏ భార్యయైనా తన భర్త చనిపోయిన తరువాత తిరిగి బ్రతికి కనబడ్తే భర్తగా పిలుస్తుందా? ఆయన చేసే వృత్తి, వ్యాపారం, అధికారంలో గల వాటివల్ల సంక్రమించే పేరుతో పిలుస్తుందా? ఆలోచిం చండి. ఏ భార్యయైనా భర్తగానే సంబోధిస్తుంది కాని ఆయన అధికారాన్ని సూచించే పేరుతో పిలువదు. భర్తను భర్తగానే గౌరవిస్తూ పిలుస్తుంది. కాబట్టి మరియ ఆయనను భర్తగా పిలిచినట్లు వ్రాయబడలేదు. బోధకుడా అని పిలిచింది. పరస్త్రీలు ఎదుటి వారి అధికారాన్ని గుర్తించి పిలుచుట తప్పుకాదు. ఆయన వారికి బోధకులు కాబట్టి మరియ ఆ విధంగా సంబోధించినట్లు సుళువుగా గ్రహించగలం. సినిమా డైరెక్టరు ఇంకనూ వివరిస్తూ కొన్నేళ్ళ క్రితం వరకూ ఈ సమాధిలో ఆయన అస్తికలు ఉండేవని చెప్పాడు. ఇతనేదో వాటిని చూసినట్లు ఇప్పుడు లేవట! ఇదెంతో హాస్యాస్పదంగా కనబడుతుందని మనకు తెలుస్తుంది. అవి ఆయన అస్తికలే అని డైరెక్టరుకెలా తెలుస్తుంది. మరియ, జూడా సమాధులు కనుగొన్నామని చెప్పాడు. అవి వారివే అని నిరూపించుటకైనా అవి ఉండాలనే కనీస జ్ఞానం లేనివాడుగా జేమ్స్ కామెరాన్ కనబ డుతున్నాడు లోకానికి. వంశపారంపర్యంగా జన్యువులను విశ్లేషించే స్థాయికి సైన్సు పెరిగింది. లేని అస్తికలతో ఈయన ఏ విధంగా విశ్లేషించి అవి క్రీస్తువని నిరూపి స్తాడు? సమాధానం లేని ప్రశ్న ఇది. డావెన్సీ కోడ్‌కే నిరూపణ లేకపోతే దానికి కొనసాగింపుగా ఆయన తీసే లఘుచిత్రం నిలుస్తుందా? తన చిత్రానికి విశేష ప్రాము ఖ్యత తెచ్చుకొనుటకు శకపురుషులైన యేసుక్రీస్తుపై బురదజల్లే ప్రయత్నం చేసిన డావెన్సీకోడ్ నిర్మాత, దర్శకులను ఆదర్శంగా తీసుకున్న జేమ్స్ కామెరాన్ క్రైస్తవలోకానికి అమాయకుడుగానే కన్పిస్తాడనుటకు ఎటువంటి సందేహమక్కరలేదు. తన వాదనకు మద్దతుగా రెండు సున్నపురాయితో చేసిన పెట్టెలను చూపించిన కామెరాన్ వాటిని క్రీస్తు, మేరీ, జూడా లవిగా ఎలా నిరూపిస్తాడు. పెట్టెలేమో రెండు, సమాధులలో ముగ్గురని చెప్తున్న ఆయన వాదన నిలబడ్తుందా? నిలబడదని విజ్ఞులెవరైనా ఇట్టే గ్రహిస్తారు. టైటానిక్ లాంటి సినిమాలు తీసుకోవాల్సిన జేమ్స్ కామెరాన్ చరిత్రను తనకిష్ట మొచ్చినట్లు మలచుటకు సమర్ధుడుకాదు. సినిమా వేరు, చరిత్ర వేరు, ఆయనకు సహకారమందించిన ఇశ్రాయేలీ పురాతత్వ శాస్త్రవేత్తకు కనీసం ఇటువంటి చిన్న సందేహాలు కూడా రానందుకు చింతి స్తున్నాం. అదే నిజమైతే ఆయనకు మరెక్కువ జ్ఞానం ఇవ్వాలని ప్రభువును ప్రార్థిస్తున్నాం.

సేకరణ, వివరణ :- **వై.కె.రాజు**

**ప్రభువైన యేసుక్రీస్తుపై ఇటువంటి విమర్శలు మీకు తెలిస్తే మాకు తెలియజేయండి. మేము తగిన సమాధానం ఇచ్చుటకు ప్రభువు కృపను బట్టి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాము. క్రైస్తవనాడు కోసం మీ కుటుంబాల్లో, సంఘాల్లో ప్రార్థిస్తారు కదూ...**

# శతాధిపతి కొర్నేలు రక్షణ పొందుట

## మరి నీవు రక్షణ పొందితివా...? (అపొ॥ 10:1-47)



బ్రదర్ గండి శామ్యూల్‌జాన్
పి.ఎం.పాలెం, గ్రేటర్ విశాఖ

ప్రభువునందు ప్రియమైన క్రైస్తవనాడు పత్రిక పాఠకులకు ప్రభుని ప్రశస్తనామమున శుభములు. ఇటలీ (రోమా) దళానికి చెందిన శతాధిపతి కొర్నేలి అతడు భక్తిపరుడు. కైసరై అను పట్టణములో నివసించెను. అతడు తన ఇంటి వారందరితో కూడా దేవునియందు భయభక్తులు కలవాడు. ప్రజలకు బహు ధర్మము చేయువాడు. మరియు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు. అతడు భక్తిపరుడై మంచి కార్యములు చేయుట ద్వారా అతని యదార్థతను రుజువు చేసెను. అయినప్పటికీ అతనికి పాపవిముక్తి అనగా ఆత్మ రక్షణ లేనివాడిగా లేఖనములందు కన్పిస్తుంది.

నీవు కూడా పాపక్షమాపణ కొరకు నూతన హృదయం ఇచ్చుటకు దేవున్ని శోధించి తెలుసుకోవాలి. అందుకు మాదిరియైన కొర్నేలి వలె దేవున్ని యదార్థతతో వెదకాలి.

ఒకదినం కొర్నేలి ప్రార్థన చేసుకొనుచుండగా ఇంచుమించు పగలు మూడు గంటల వేళ దేవుని దూత అతని యొద్దకు వచ్చి కొర్నేలి అనిపిలుచుట దర్శనమందు తేటగా అతనికి కనబడెను. అతడు దూత వైపు తేరిచూచి భయపడి ప్రభువు యేమని అడిగెను. అందుకు దూత నీ ప్రార్థనలును, నీ ధర్మకార్యములను దేవుని సన్నిధికి జ్ఞాపకార్థంగా చేరినవి. ఇప్పుడు నీవు యొప్పె (పట్టణము)కు మనుష్యులను పంపి పేతురు అను మారుపేరుగల సీమోనును పిలిపించుము. అతడు సముద్రపు దరినున్న సీమైనను ఒక చర్మకారుని ఇంట దిగియున్నాడని కొర్నేలితో చెప్పెను.

సజీవుడైన దేవుని మనసారా వెదకాలి. కనుగొనడానికి ఆశపడి ప్రార్థించితే దేవుడు నీకు తన్ను బయలుపరుచుకొనును. కొర్నేలి వలె నీతిగా జీవించుటకు ప్రయత్నించాలి.

పరిశుద్ధ గ్రంథమైన బైబిలులో ఈలాగు వ్రాయబడింది. **"భూదిగంతముల నివాసులారా నావైపు చూచి రక్షణ పొందుడి - నేనే దేవుడను మరి ఏ దేవుడును లేడు"** (యెష 45:22) ప్రభువైన క్రీస్తు యేసు మాట్లాడే దేవుడని,దర్శనమిచ్చి తన్ను బయలు పరుచుకొనే దేవుడని, నీ కోరికను సిద్ధింపజేసే రక్షకుడని ప్రకటింపగా విన్నవారు పరీక్షించాలనే క్రైస్తవులు ఆశిస్తారు.

కొర్నేలి తనతో మాట్లాడిన దూత వెళ్లిన పిమ్మట ఆ మాటలు నమ్మి అతడు తన ఇంటివారిలో ఇద్దరిని ఒక రాణువవానిని యొప్పె అను పట్టణమునకు పంపెను. యొప్పెలో ప్రభువైన క్రీస్తు యేసు శిష్యుడు, అపొస్తులుడైన సీమోను పేతురు కొర్నేలి పంపిన మనుష్యులు వచ్చేసరికి ప్రార్థనలో ఉండెను. పేతురునకు కూడా ప్రభువు

(వచ్చే సంచికలో...)


# మూడురోజుల దైవసేవకుల సదస్సు

2007 మే 1,2,3 తేదీల్లో

వాక్యోపదేశకులు
అపొ॥ యనమల ఐజక్ గారు

ప్రభువు సేవకు పిలుపు కలిగి సంపూర్ణ సమర్పణతో సేవచేయుచున్న దైవసేవకుల కోసం సేవకుల సదస్సును ఫెయిత్ హోమ్ చర్చిలో మూడురోజులు ఏర్పాటుచేయడమైనది. ఇందులో అపొస్తలుల యొక్క బోధను, క్రమమును, ఉపదేశమును దైవజనులు అపొ॥ **యనమల ఐజక్** గారు, వారితో వున్న సేవకులు బోధించెదరు. దీని ద్వారా మీరు చేయుచున్న పరిచర్యలో అద్భుతమైన మార్పు కలిగి ప్రభువు సేవలో ఆత్మలు సంపాదించుటలో పరిశుద్ధాత్ముడు మీ సేవాజీవితంలో గొప్ప మలుపు త్రిప్పును. ఉత్సాహవంతులైన దైవసేవకులు మా ఆహ్వానాన్ని అందుకొని పాలుపొందవలసిందిగా ప్రేమతో ఆహ్వానించుచున్నాము. పాలుపొందువారు ఏ సంస్థలో చేరక స్వతంత్రంగా ఉంటూ విశ్వాసంతో సేవచేయువారై ఉండవలెను. రావాల్సిన వారు ముందుగా మాకు ఫోన్‌ద్వారా గానీ, లెటర్ ద్వారా గానీ తెలియపరచాలని ఆశిస్తున్నాం.

ప్రేమతో ఆహ్వానించువారు
ఫెయిత్ హోమ్ మినిస్ట్రీస్

సెక్టర్-1, ఎంవిపి కాలనీ, గ్రేటర్‌విశాఖ- 530 017,
ఫోన్ : 0891-2531328

# మినిస్ట్రీలు

ధారావాహికం-5

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను - బైబిల్

# విదేశీయులు పాల్గొన్న క్రైస్తవ సభలను అడ్డుకుంటున్న స్వదేశీయులు

సంపూర్ణ వివరణ బైబిల్ ప్రామాణికంగా 'క్రైస్తవనాడు'లో మన ఆధ్యాత్మిక మేలు కోసం

## విదేశీయులు వచ్చి మనకు బోధించాల్సిన అవసరం ఉందా?

'మినిస్ట్రీలు' శీర్షికపై ఆంధ్రా అంతట నుండి మాకు వస్తున్న అభినందనల విషయమై దేవునికి స్తోత్రములు. వ్రాయబడుచున్న కథనాలు బైబిలుకు అనుకూలంగానే రాస్తున్నట్లు చదువరులెందరో మాకు అభినందనలు తెలుపుటను బట్టి సంతోషిస్తున్నాము. బైబిలుకు అనుకూలంగా వ్రాయబడినవి ఎవరికైనా నొప్పిస్తే వారే బైబిలుకు అనుకూలంగా తమ విషయాలను మార్చుకోవాలి. దేవుని మాటలుగా బైబిలునందున్న వచనాలు నొప్పించనిదెవ్వరికి? ఆలోచించండి!

మనందరం ఏదో ఒక విషయంలో దేవుని వద్ద నుండి తప్పిపోవుచూనే వుంటామని ఎరుగనివారము కాము. ప్రభువు మనపై చూపు మహాకృపను బట్టి లేఖనాలకు అనుకూలంగా మన బ్రతుకుకాలమంతా మారుటకే ప్రయత్నించాలి. లేఖనానికి విరుద్ధంగా మన జీవితంలో ఎన్నడైననూ ఏదైనా కనబడితే దాన్ని మార్చుకొనుటకే ఇష్టపడాలి. అలా చేసే శక్తి మనకు లేనప్పుడు ప్రభువును వేడుకుంటే ఆయన మనలను మార్చుటకు ఇష్టపడే సమర్థత కలవారని బైబిలుయందు అత్యాసక్తి గల క్రైస్తవులకు తెలిసిన సంగతేనని మీకు నేను ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు.

క్రైస్తవనాడు వ్రాయునది మనందరి ఆధ్యాత్మిక మేలుకొరకేనని విమర్శించువారెవరైనా గ్రహించుకొనుట ప్రాముఖ్యమైన విషయంగా విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. క్రైస్తవనాడు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత విమర్శలకు తావివ్వదని ఎరిగి దేశసార్వభౌమత్వాన్ని కాపాడుటలో ఎల్లవేళలా జాగరూకతతో మసలుకునేట్లుందని అత్యధికశాతం పాఠకుల అభిప్రాయం. లేఖనానుకూలంగా ఉంటూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుటలో పేరెన్నికగన్నవై ప్రముఖులచే ప్రశంసించబడుతున్న మినిస్ట్రీలు ఎన్నో వున్నాయి.

వ్రాయబడినవాటిని చదివి ఆలోచించండి. మేము వ్రాసిన విధంగా బైబిలుకు వ్యతిరేకంగా వున్న మినిస్ట్రీలు ఎక్కడైనా కనబడితే మీరు యేసుక్రీస్తుకు మహిమతెచ్చేవారిగా ఉండుటకు వారిని ప్రశ్నించి సరిచేయండి.

(సశేషం)

# ఫెయిత్ హోమ్ మినిస్ట్రీస్

## విశాఖలో అసామాన్య క్రైస్తవబోధకులైన గుంటూరు జిల్లా వాసి అపొ॥యనమల ఐజక్ 36 సంవత్సరాల సేవానుభవం

క్రైస్తవనాడు, విశాఖప్రతినిధి: ఎప్పుడు చూసినా చిరునవ్వు, ఎవర్ని చూసినా అదే నవ్వుతో పలకరింపు విశ్వాసుల ఆలోచన లలోఆయన



బ్రదర్ హ్యారీ గోమ్స్, వారి పిల్లలతో సిస్టర్ లిల్లీ ఐజక్

దైవప్రేమకలవారు. సంఘాన్ని దేవునిలో బలంగా ఎదుగుటకు అహర్నిశలు శ్రమించే క్రీస్తు సేవకులు. ఆయనే అపో॥ యనమల ఐజక్. ఆయనను గూర్చి టూకీగా ఆయన మాటల్లోనే చూడండి...

గుంటూరు జిల్లా నెమళ్ళ కల్లు అనే కుగ్రామమే ప్రభువు భూమిపై ఆయనకు నిర్ణయించిన ఊరు. తల్లి మరియమ్మ, తండ్రి జోసెఫ్ గార్ల పుత్రులు, వీరు గర్భాన ఉన్నప్పటికే తల్లికి టి.బి. (క్షయ) వ్యాధి ఉండేది. ఆ రోజుల్లో టి.బి అంటే మరణానికి దగ్గరున్నట్లే. ప్రభువు చిత్తంలో ఉన్నవారు గాబట్టి ఐజక్ జన్మించుటకు ప్రభువు కృప తోడైంది. పుట్టుకలో అతిబలహీనం అయినను తల్లి ప్రార్థనాబలం వల్లను, కుమారుని దైవసేవకునిగా చేయుటకు సంసిద్ధురాలగుట వలనను ఆయన దినదినాభివృద్ధి చెందారు. తల్లి కొన ప్రాణంతో ఉన్న తనను 3 నెలలు అతిజాగ్రత్తగా పెంచారు. ప్రభువు దర్శనంలో (స్వప్నంలో) నా సేవకునిగా అభిషేకిస్తున్నానని అమ్మగార్కి తెలియజేశారని చెప్పారు. తరువాత చిన్నతల్లి, చిన్నాయన తనను దత్తత తీసుకొని చదివించారు. చదువుకున్న రోజుల్లో తను అనేక చెడు వ్యసనాలతో ఉండేవారని చెప్పారు. ఆయన తల్లి దైవసేవకునిగా ఉండవలసిన నీవు ఇటువంటి దుర్వ్యసనాలకు బానిసగా మారరాదని అనేకసార్లు హెచ్చరించి నట్లు చెప్పారు. ప్రభువుకు ప్రార్థించి అనేకసార్లు కన్నీటితో ఆవె మొరపెట్టిన తల్లి ప్రార్థన ఫలించింది. ఆ ప్రార్థనకు జవాబుగా ప్రభువు ఎస్.ఎల్.సి. పరీక్ష రాసి ఇంటికొచ్చిన



తనతో మాట్లాడి స్వస్థపరచబడ్డారు. ఆనాటినుండి అనేక ప్రాంతాలలో ప్రభువుని గూర్చి ప్రకటిస్తూ, కృపకు పాత్రులగుచు, సేవలో కొనసాగు చున్నట్లు మనకు తెలిసిందే.

గుంటూరు జిల్లా నెమళ్ళకల్లు గ్రామంలో మరణావస్థలో జన్మించిన శిశువు నేడు గ్రేటర్ విశాఖలో ఆశ్చర్యకర సేవకునిగా మారిన వైనం ఎంతైనా అభినందనీయం. యేసు క్రీస్తు చేయు కార్యాలలో గ్రేటర్ విశాఖలో ఆపో॥ యనమల ఐజక్ సాక్ష్యం ఒక ఎత్తైతే, ఆయన సేవా పరిచర్య మరొక ఎత్తు. ఆంధ్రా అంతటా ప్రభువు కార్యాలతో ముందంజలో ఉన్న వారెనేకులు. వారిలో అపో॥ యనమల ఐజక్ ఒకరని విశాఖలోగల అనేక ప్రాంత విశ్వాసులు చెప్తుంటారు. అటువంటి వారెందరో సేవకు అవసరం. ఆంధ్రాఅంతటా అనేకులు లేవాలని ప్రార్థించాలి. వారి కొరకు, వారి సేవకొరకు అనుదినం ప్రార్థించాలని క్రైస్తవులెక్కడ కూడినా మాట్లాడుకుంటుంటారు.

అపో॥ యనమల ఐజక్ చెప్పూ తన దగ్గర ఒక పర్యాయం. సువార్త విన్న బ్రదర్ హ్యారీ గోమ్స్ సంతోషించి, ప్రభువునందు మరెంతో బలపడ్డారని చెప్పారు. బ్రదర్ హ్యారీగోమ్స్



బ్రదర్ హ్యారీ గోమ్స్, వారి పిల్లలతో అపొ॥ యనమల ఐజక్

చెన్నైనందు మాత్రమేకాక ఆంధ్రా అంతటను నేడు ప్రభువు కొరకు బలంగా వాడబడుచున్న దైవజనులని చెప్పారు. అపో॥ ఐజక్ అలా చెప్తుండగానే గోమ్స్ యొద్దనుండి ఫోన్ రావడం, ఆయన ఐజక్‌ను చూచుటకు వస్తున్నారని చెప్పడం జరిగింది. గోమ్స్ చెప్పినట్లుగా వచ్చి ఆయునతో తన అనుభవాలను పంచుకున్నారు. ఐజక్ దంపతులు హ్యారీగ్యోమ్స్ మరియు వారి పిల్లలు ప్రభువునందు పొందిన మేలు చెప్పారు. ప్రభువును మహిమ పరుస్తూ స్తుతించారు. సహోదరుల మధ్య అంతటి ఐక్యత మరింత విస్తరించాలని అదే క్రీస్తునందు మనకాశీర్వాదమని గుర్తించి వారికొరకు ప్రార్థన చేయుటకు ఇష్టపడదాం. ఒకరియందొకరు ఆనందించుటే ప్రభువు కోరేదని, అలా అందరూ కలిసి ప్రభువును ప్రకటించుటే ప్రభువు చిత్తమని ఎరిగినవారే నిజక్రైస్తవులు, మనమలా ఉండుటకు తగు సహాయం ప్రభువు దయచేయును గాక! ఆమెన్.

RNI APTEL/2006/17980



# పంచదార్లలో యేసుక్రీస్తు ప్రార్థనామందిర ప్రతిష్ట

## ప్రతిష్ఠాపకులు మరియు ప్రసంగీకులు...

## బిషప్ డా॥ కె.జాన్‌పీటర్


ఫౌండర్& డైరెక్టర్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యుపిఎఫ్), గ్రేటర్‌విశాఖ



బిషప్ డా॥కె.జాన్‌పీటర్




క్రైస్తవనాడు, అనకాపల్లి ప్రతినిధి: బిషప్ డా॥కె.జాన్‌పీటర్ జనవరి 19 క్రీ॥శ॥ 2007న విశాఖ జిల్లా అచ్యుతాపురం దరి పంచదార్లలో యేసుక్రీస్తు ప్రార్థనామందిరాన్ని ప్రతిష్టించారు. కాపరి జాషువారాయ్ మందిరం కోసం అనేక సంవత్సరాల నిరీక్షణ ఈ ప్రతిష్టతో తీరిందని పరిసర ప్రాంత క్రైస్తవులు చెప్తున్నారు. అచ్యుతాపురం మెయిన్‌రోడ్డు పక్కనే నిర్మించబడిన మందిరం చూపరులకు ఎంతో ఆకర్షణీయంగా కనబడుతుంది. అంతటి చక్కనైన మందిరాన్ని తమ ప్రాంత క్రైస్తవుల ప్రార్థనల కొరకు నిర్మించి ఇచ్చిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు వారు స్థాపించిన యుపిఎఫ్ కొరకు తమ ప్రార్థనలలో ఎల్లప్పుడునూ గుర్తుంచుకుంటామని పాస్టర్ దంపతులు చెప్పారు. తాము మందిరం లేక పడిన కష్టాలు విన్నవించిన వెంటనే తగిన విధంగా నిర్మించి ఇచ్చిన యుపిఎఫ్ వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు చెల్లించుకుంటున్నామని వారు తెలియజేశారు. బిషప్



సరోజిని దేవదాసు దంపతులు

డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారు ఆదుకొనుటలోనే కాకుండా వాక్యమందించి, ఆత్మీయంగా బలపరచుటలోనే ఎక్కువగా ఆనందించువారని కూడిన క్రైస్తవులందరూ అనుకొనుట ఆశ్చర్యమే! ఎందుకనగా నేటి దినాలలో వాక్యం చెప్పువారు ఆదుకోలేని పరిస్థితి. ఆదుకొన్నవారు వాక్యం చెప్పలేని పరిస్థితుల్లో ఎక్కువగా ఉంటున్నారని అధిక శాతం క్రైస్తవుల అభిప్రాయం. డా॥కె.జాన్‌పీటర్ అయితే ఆదుకొనుటలోనే గాక తాను ఉన్నత స్థితిలో వున్ననూ, వాక్యం చదివి అందరికీ అర్థమయ్యేరీతిలో అత్యున్నత స్థితిలో ఉంటారని ఆయననెరిగిన వారు బహు సంతోషంగా చెప్తుంటారు.

పంచదార్లలో యేసుక్రీస్తు ప్రార్థనామందిరం యుపిఎఫ్ వారి ఆధ్వర్యంలో కట్టబడినను 'క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీస్' అధిపతులుగా పరిగణింపబడుతున్న సరోజిని దేవదాస్ దంపతులకు కాపరి సుపరిచితులగుట వలన వారిని ఆహ్వానించారు. వారు మందిర ప్రతిష్టకు వచ్చి, వాక్యం ఆసాంతం విన్నారు. వారి సంస్థలో వారు అందరిచే మమ్మీ-డాడీలుగా పిలుచుట ఆ పరిసర ప్రాంత క్రైస్తవులందరికీ తెలిసిందే!

సరోజిని దేవదాస్ దంపతులు బిషప్ డా॥కె.జాన్‌పీటర్ గారిచే ప్రతిష్టింపబడిన మందిరానికి వచ్చి వాక్యం ఆసాంతం విన్న విధానం కూడిన క్రైస్తవులను ఎంతో ఆకట్టుకుంది. ఆహ్వానించిన కాపరి వారిని గూర్చి పట్టించుకొనుటకు సమయం లేక, పట్టించుకోకపోయిననూ వారు పెద్ద మనసుతో చివరి వరకు కూర్చుని బిషప్ డా॥కె.జాన్‌పీటర్ బోధించిన దేవుని మాటలను విన్నారు. క్రీస్తు మందిర ప్రతిష్టగా వారు తలచి, ఆనందంతో చివరి వరకు వున్న విధానం, వారి వలన లబ్దిపొందిన అక్కడున్న కాపరులెందరికో ఆదర్శం కావాలి.

నేటి దినాల్లో సంఘాల పెద్దలనుకునే వాళ్లలో ఐక్యత లేక క్రైస్తవ్యం వెనుకబడుతుందని తలంచువారికి ఆనాటి సంఘీభావన ఎంతో సంతోషాన్ని కలుగజేస్తుందనుటకు ఎటువంటి సందేహం అక్కర్లేదు.

క్రైస్తవనాడు విజ్ఞాపనగా మునుపటి సంచిక నందు వచ్చిన శీర్షికలో యూదాను గూర్చి వ్రాసిన దానిపై ఆంధ్రాలో అనేక ప్రాంతాల నుండి అభినందనలు ఫోన్ల ద్వారా వెల్లువగా వస్తున్నాయి. యూదాకు సంబంధించిన విషయం క్రైస్తవనాడులో వ్రాయగలుగుటకు కారణం యుపిఎఫ్ సహవాసంలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తన సహచరులైన యుపిఎఫ్ వారికి బోధిస్తుండగా విన్నదాంట్లో కొంతమాత్రమే! ప్రభువు తన పరిచర్యను ఎంత జాగ్రత్తగా నడిపారో గ్రహించాలంటే ఎదుటివారిని ప్రేమతో మాత్రమే ఆదరించు క్రీస్తుకు కల్గిన మనసుండాలి. క్రీస్తుయేసుకు కలిగిన ఆ మనసు పుష్కలంగా వున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్ క్రీస్తుపరిచర్యను సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నవారిగా కనబడతారు. తన యుపిఎఫ్‌ను ఆ విధంగా నడుపుటకు అదే కారణమని ఆయన ప్రేమను రుచి చూసినవారికి మాత్రమే తెలుస్తుంది. ఆయన మాటల్లో అనేకసార్లు "ఎదుటి వారి లోపాల్ని ఎంచుట నా పనికాదు.... అలా ఎంచుతూ పోతుంటే తన పరిచర్యకు ఆటంకంగా అనిపిస్తుందని" భావిస్తానన్నారు. ప్రభువైన యేసుక్రీస్తును మాదిరిగా తీసుకుని తన పరిచర్యను నడుపుటకు ఇష్టపడుతుంటానని ఆయన అనేకసార్లు చెప్తుంటారని యుపిఎఫ్‌ను ఎరిగిన వారు అంటుంటారు. లోపాలను ఎంచుట మొదలుపెడితే ఎవరూ దేవునిపని చేయుటకు అవకాశం ఉండదని చెప్తుంటారు. ఎందుకనగా ప్రతివారిలోనూ ఏదో ఒక లోపం ఉంటుందని, దాన్ని సరిచేసి సేవలో వాడబడుటకు తాను అధిక ప్రాధాన్యతనిస్తానని చెప్తుంటారాయన. ఆ విధంగా అనేకులు యుపిఎఫ్ వారి పరిచర్యలో మార్పుచెంది, క్రీస్తుకు సేవకులుగా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలలో స్థిరపడినట్లు తెలుస్తోంది. యుపిఎఫ్‌లాంటి సహవాసాలు ఆంధ్రా అంతటా మరింత విస్తరించాలని ప్రార్థించవలసిన బాధ్యత క్రైస్తవ కుటుంబాలవారందరికీ ఉందని గుర్తెరిగి ప్రార్థిద్దాం. ప్రభువు ప్రతి సమయమందు తగు సహాయాన్ని బిషప్ డా॥కె.జాన్‌పీటర్, వారి కుటుంబానికి మరియు యుపిఎఫ్ వారందరికీ దయచేయును గాక! - ఆమేన్ (అట్లవునుగాక!)

ప్రార్థనలో....



*Bishop Dr.***K.JOHN PETER**
*Founder & President*
*U.P.F., Greater Visakha*



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20